# ముగిసిన సమరం

- ఉమ్మడి జిల్లాలో సజావుగా ఓటింగ్
- ఉదయం 7 గంటల నుంచే కదిలిన ఓటర్లు
- సమయం ముగిసినా 172 కేంద్రాల్లో బారులు
- పలుచోట్ల కొద్దిసేపు ఈవీఎంల మొరాయింపు
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం
- ఊపిరిపీల్చుకున్న యంత్రాంగం
- స్ట్రాంగ్ రూముల్లో అభ్యర్థుల భవితవ్యం
- ఈ నెల 3న ఓట్ల లెక్కింపు
- గెలుపోటముల అంచనాల్లో నేతలు తలమునకలు
- ఎల్లుండి దాకా ఎదురుచూపులే

కరీంనగర్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : అసెంబ్లీ ఎన్నికల సమరం ముగిసింది. గురువారం పోలింగ్ ఘట్టం పూర్తయింది. ఇక కౌంటింగ్ మాత్రమే మిగిలి ఉన్నది. 2023 ఎన్నిలకు సంబంధించి కేంద్రం అక్టోబర్ 9న షెడ్యూల్ ఇచ్చింది. నవంబర్ 3న నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ రోజు నుంచి నవంబర్ 10 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశమిచ్చింది. 15న తుది జాబితాను విడుదల చేయగా, ఆ రోజు నుంచే ప్రచారాన్ని ఉధృతం చేసిన అన్ని పార్టీలు.. దాదాపు పక్షం రోజులపాటు తమ హోరెత్తించాయి. విజయం సాధించేందుకు విశ్వ ప్రయత్నం చేశాయి. అన్ని పార్టీలకు చెందిన అగ్రనేతలు ఉమ్మడి జిల్లాను చుట్టుముట్టారు. భారీ బహిరంగ సభలు నిర్వహించారు. రోడ్డు షోలు, ఇతరత్రా మీటింగ్‌లు నిర్వహించారు.



కరీంనగర్‌లోని ఎస్సారార్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎంలను తరలిస్తున్న సిబ్బంది

## పోలింగ్ ప్రశాంతం

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చెదురుమదురు ఘటనలు మినహా సజావుగా సాగింది. 12 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా పోలింగ్ సాగింది. కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా మంథని నియోజకవర్గంలో నాలుగు గంటలకే ముగిసింది. అయితే ఓటర్లు పెద్దసంఖ్యలో బారులు తీరడంతో ఈ నియోజకవర్గంలో రాత్రి 8 గంటల వరకు సాగింది. కరీంనగర్‌లోని కిసాన్‌గర్, సుభాష్‌నగర్, శంకరపట్నం మండలం ముత్తారం, కేశవపట్నం, వేములవాడతోపాటు ఫాజుల్‌నగర్, వీర్నపల్లి మండలంలోని కంచర్ల, వన్‌పల్లి, ముత్తారం మండలం ఖమ్మంపల్లి, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, కోరుట్ల, పెగడపల్లి మండలాల్లో పలు చోట్ల ఈవీఎంలు మొరాయించగా, కొద్దిసేపు అంతరాయం కలిగింది. దీంతో అధికారులు వెంటనే కొత్తవి అందుబాటులోకి తెచ్చారు. సమస్యాత్మక ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో 144 సెక్షన్ విధించారు. ఎన్నికల నిబంధనలను పక్కగా అమలు చేశారు. అన్ని పార్టీల కార్యకర్తలను పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఉంచారు. నిబంధనల ప్రకారం సాయంత్రం ఐదు గంటలకే పోలింగ్ ముగియాల్సి ఉండగా, అప్పటికే దాదాపు 172 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరారు. దాంతో సదరు కేంద్రాల్లో అదనంగా మరో ఒకటి రెండు గంటల పాటు సమయాన్ని ఇచ్చి ఓటు వినియోగించుకునేలా అనుమతించారు.

## ఊపిరిపీల్చుకున్న యంత్రాంగం

చెదురుముదురు సంఘటనలు మినహా జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో జిల్లా అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆది నుంచీ ఇటు ఎన్నికల అధికారులు, అటు పోలీస్ అధికారులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అక్టోబర్ 9న షెడ్యూల్ రాగా, అప్పటి నుంచే రంగంలోకి దిగారు. జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాను సారం ముం దుకెళ్లారు. ఓవైపు ఓటర్ల జాబితాలు తయారు చేస్తూనే, వివిధ ప్రాంతాల నుంచి ఈవీఎంలను తెప్పించారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. నిబంధనలను ఎవరూ ఉల్లంఘించకుండా డేగకన్ను వేశారు. ఇటు పోలింగ్ శాతాన్ని పెంచేందుకు విస్తృత ప్రచారం చేశారు. గురువారం ఓటింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మొత్తంగా చిన్న చిన్న పొరపాట్లు మినహా అన్ని ఘట్టాలనూ విజయవంతంగా పూర్తి చేశారు. ఒక టీ రెండు చోట్ల కాంగ్రెస్ నేతల అత్యుత్సాహం కనిపించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి, సద్దుమణిగించారు. ఇవి మినహా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఇటు అధికారులు, అటు పోలీసు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## స్ట్రాంగ్ రూంల్లో భవితవ్యం

నాలుగు జిల్లాల్లోనూ కౌటింగ్ కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేసిన అధికారులు, స్ట్రాంగ్ రూంలను సిద్ధం చేశారు. పోలింగ్ ముగిసన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)లు, వోటర్ వెరిఫైయేబుల్ ఆడిట్ ట్రయల్ (వీవీప్యాట్)లను అర్ధరాత్రి స్ట్రాంగ్ రూంలకు తరలించారు. కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల ఈవీఎం, వీవీప్యాట్‌లను ఎస్సారార్ కాలేజీ.. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి ఈవీఎంలను నూకపల్లిలోని వీఆర్కే కాలజీ.. పెద్దపల్లి, రామగుండం, మంథని ఈవీఎంలను మంథని జేఎన్టీయూ.. సిరిసిల్ల, వేములవాడ ఈవీఎంలను తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకల పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూముల్లో భద్రపరిచారు. ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచే కౌటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుండగా, అప్పటి వరకు భారీ భద్రత ఉంచనున్నారు.

## అంచనాల్లో అభ్యర్థులు

అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలో నిక్షిప్తమైంది. ఎల్లుండి (ఆదివారం) కౌటింగ్ తర్వాతే తేలనున్నది. గురువారం పోలింగ్ ప్రక్రియ ముగియడంతో ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపోటములు అంచనాల్లో మునిగి తేలుతున్నారు. తాము చేసిన ప్రచారం ఏ మేరకు ఫలిస్తుందో? అనుకున్న స్థాయిలో ఓట్లు వస్తాయా..? రావా..? ఎక్కడైనా పొరపాట్లు జరిగాయా..? అన్న అంశాలను లోతుగా విశ్లేషిస్తున్నారు. తమ పార్ట ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలను పిలిపించుకొని బూత్‌లవారీగా, సామాజిక వర్గాలవారీగా లెక్కలు వేసుకుంటున్నారు. అయితే బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



తిమ్మాపూర్: పర్లపల్లిలో ఓటరు స్లిప్‌లను చూపిస్తున్న మహిళా ఓటర్లు



మానకొండూర్ : బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు



ఆర్అండ్ఆర్ కాలనీ చీర్లవంచలో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న అన్నా, చెల్లెలు

| నియోజకవర్గం | 2018 శాతం | గురువారం పోలింగ్‌శాతం (సాయంత్రం ఐదు గంటలవరకు) |
|---|---|---|
| కరీంనగర్ | 68.18 | 64.17 |
| మానకొండూర్ | 85.41 | 75.12 |
| హుజురాబాద్ | 84.00 | 70.23 |
| చొప్పదండి | 79.52 | 70.25 |
| కోరుట్ల | 75.55 | 73.69 |
| జగిత్యాల | 78.28 | 73.54 |
| ధర్మపురి | 79.86 | 77.5 |
| సిరిసిల్ల | 80.57 | 73,42 |
| వేములవాడ | 80.41 | 78.43 |
| రామగుండం | 71.75 | 67.21 |
| మంథని | 85.14 | 74.12 |
| పెద్దపల్లి | 83.86 | 67.01 |

### 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉన్న మొత్తం ఓటర్లు, వినియోగించుకున్న ఓటర్ల వివరాలు

| నియోజకవర్గం | మొత్తం ఓటర్లు | పురుషులు | మహిళలు | ఇతరులు | ఓటింగ్ మొత్తం | శాతం |
|---|---|---|---|---|---|---|
| కరీంనగర్ | 2,87,021 | 97,867 | 97,815 | 2 | 1,95,684 | 68.18 |
| చొప్పదండి | 2,12,276 | 78,896 | 89,909 | 1 | 1,68,806 | 79.52 |
| కోరుట్ల | 2,16,038 | 70,456 | 92,761 | 0 | 1,63,217 | 75.55 |
| జగిత్యాల | 2,02,590 | 70,647 | 87,947 | 2 | 1,58,596 | 78.28 |
| ధర్మపురి | 2,06,622 | 75,767 | 89,442 | 0 | 1,65,209 | 79.86 |
| సిరిసిల్ల | 2,18,329 | 81,958 | 93,941 | 0 | 1,75,899 | 80.57 |
| వేములవాడ | 1,92,670 | 68,293 | 86,638 | 0 | 1,54,931 | 80.41 |
| హుస్నాబాద్ | 2,22,436 | 92,100 | 93,876 | 0 | 1,85,976 | 83.61 |
| హుజురాబాద్ | 2,09,224 | 88,118 | 87,633 | 4 | 1,75,755 | 84.00 |
| మానకొండూర్ | 2,01,986 | 84,832 | 87,679 | 1 | 1,72,512 | 85.41 |
| మంథని | 2,06,715 | 88,285 | 87,710 | 0 | 1,75,995 | 85.14 |
| రామగుండం | 1,89,092 | 69,765 | 65,910 | 3 | 1,35,678 | 71.75 |
| పెద్దపల్లి | 2,21,919 | 93,481 | 92,610 | 3 | 1,86,094 | 83.86 |
| మొత్తం | 27,86,918 | 10,60,465 | 11,53,871 | 16 | 22,14,452 | 79.45 |

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

CHANGE OF NAME

★I, MYAKALA AASHALU, R/o. 9-61, Gambhirpur Village, Kathlapur Mandal, Jagitial Dist.-505 306, T.S. Changed My Name as ADI ASHALU, S/o. Devaiah.
NT-313033

★I, ADDLA MALLESHAM, S/o. Addla Pedda Rajam, R/o. 9-36 Muthyampet Village, Mallapur Mandal, Jagitial Dist., TS-505 331. Changed My Name as EDLA MALLESH, S/o. Edla Peddi Rajam.
NT-313033

★I, ADDLA PEDDA RAJAM, R/o. 9-35, Muthyampet Village, Mallapur Mandal, Jagitial Dist., TS-505 331. Changed My Name as EDLA PEDDI RAJAM, S/o. Edla Gangaram.
NT-313033

★I, ADDLA RAJU, R/o. 9-35, Muthyampet Village, Mallapur Mandal, Jagitial Dist., TS-505 331. Changed My Name as EDLA RAJU, W/o. Edla Peddi Rajam.
NT-313033

★I, ADDLA LAXMI, R/o. 9-36, Muthyampet Village, Mallapur Mandal, Jagitial Dist., TS-505 331. Changed My Name as EDLA LAXMI, S/o. Edla Mallesh.
NT-313033

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194